
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 5-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

## నాటుసారా స్థావరంపై పోలీసుల దాడి



# ఎల్ఆర్ఎస్‌కు మరో అవకాశం




**నల్గొండ, జులై 4 :** అనధికార లేఅవుట్ల క్రమబద్దీకరణకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)కు ప్రభుత్వం దరఖాస్తుదా రులకు మరోసారి అవకాశం ఇచ్చింది. జూలై31 వరకు 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించింది. జిల్లాలో ఎల్ఆర్ఎస్‌కు నామ మాత్రంగానే స్పందన కనిపిస్తోంది. రియల్ భూమ్ లేకపోవడంతో రియల్ వ్యాపారులు క్రమబద్ధీకరణకు ముందుకు రావడంలేదని తెలుస్తోంది. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు గ్రామపంచాయతీల పరిధిలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం ఆరేళ్లుగా కసరత్తు చేస్తూనే ఉంది. గత సంవత్సరం మార్చి31వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 రాయితీ ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత జూన్ 30 వరకుపొడిగించింది. జిల్లాలో కొంతమంది దరఖాస్తులు ముందుకు వచ్చినా చిన్నచిన్న లోపాలతో దరఖాస్తులు పెండింగ్‌లో చూపడంతో నిరాశపడ్డారు.



పట్టు జారిందా..

## ప్రాణం గోవిందా

- గత నెలల నుండి పత్రికలలో ప్రచురించబడిన పట్టించుకోని అధికారులు
- ప్రాణం పోయినా తరువాత.. తెలుస్తుందా మీకు

4



4

## రైతులను బెంబేలెత్తిస్తున్న మోటార్ దొంగలు



3 లో..

- రూ.287 కోట్లతో పనులు వేగవంతం
- 12,230 ఎకరాలకు సాగునీరు అందించి తీరుతాం
- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి

## డిసెంబర్ నాటికి 'దున్నపోతుల గండి' పూర్తి

# వాగ్దానాలను మరిచిన ప్రభుత్వం

**- ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు**

**- ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్**



**అనంతగిరి జూలై 04 (ప్రజాజ్యోతి):**అనంతగిరి మండలం పరిధిలో పాఠశాలల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రకటన ద్వారా ఆయన స్పందిస్తూ తాము అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో పిఆర్సి ని ప్రకటిస్తామని సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం పాఠశాలలకు ఉపాధ్యాయులు అడగకపోయినా అల్పాహార సౌకర్యంతో పాటు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తామని ప్రకటించడం మాత్రం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు మార్కెట్ ధరలకు అనుగుణంగా రేట్లు పెంచకుండా నాణ్యత పేరుతో ఉపాధ్యాయులను పనిష్మెంట్ కు గురిచేయాలని భావించడం మాత్రం అన్యాయమని వాపోయారు. అల్పాహారం మధ్యాహ్న భోజన నిర్వహణ బాధ్యతలు నుండి ఉపాధ్యాయులను వెంటనే తప్పించాలని ఉపాధ్యాయులకు అల్పాహారం మధ్యాహ్నం భోజనం కల్పించాలని నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ఇన్స్ట్రక్టర్లను ఆయాలను వెంటనే నియమించాలని కోరారు.

# పాటల ఊట అరుణోదయ నాగన్న



**నూతనకల్.. జూలై 04 (ప్రజా జ్యోతి):**
అరుణోదయ వ్యవస్థాపకులు, విప్లవ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఖమ్మంలో తుది శ్వాస విడిచారు. సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో స్థానిక నూతనకల్ మండల కేంద్రం లో కామ్రేడ్ అరుణోదయ నాగన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ×ఖీఖ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, అరునోదయ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్ లు మాట్లాడుతూ.. కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఎమర్జెన్సీ కాలంలో విప్లవోద్యమానికి ఆకర్షితులై నాటినుండి నేటి వరకు సాంస్కృతిక ఉద్యమంలో అలుపెరగని కృషి చేశారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం అనేక ప్రజా కళారూపాలను, బుర్రకథలను, జానపదులను రచించడమే గాకుండా స్వయంగా తానే పాడి ప్రజలను మేలుకొలిపారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న పాడిన పాటలు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి అన్నారు. సద్దాం హుస్సేన్, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ అమరవీరులు ఎల్లన్న, బాటన్న, ముష్కి, కాచనపల్లి అమరవీరులు తో మొదలుపెట్టి రవన్న,లింగన్న వరకు అమరవీరులను ప్రజల గుండెలపై స్థిర స్థాయిగా నిలిచిపోయేలా పాటలు పాడారు అన్నారు. అరుణోదయ నాగన్న తుది శ్వాస వరకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడిగా కొనసాగరని తెలిపారు. పేదరికం అనారోగ్యంతో పోరాటం చేస్తూనే తన తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో పనిచేశారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం సాంస్కృతిక ఉద్యమానికి, విప్లవ ఉద్యమానికి తీరని లోటుని అన్నారు. నాగన్న ఆశయాలైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజాయుద్ధ పంథా లో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కర్యక్రమం లో దేసోజు మధు, ముప్పాని సుదర్శన్ రెడ్డి, గడ్డం శ్రీను, గంట కార్తీక్,వెంకన్న, సైదులు,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# ముప్పారంలో సర్ సర్వే ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్ కృష్ణయ్య

**నిడమనూరు, జూలై 4(ప్రజా జ్యోతి):**
ముప్పారం గ్రామాలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియలో భాగంగా శనివారం మండలంలోని ముప్పారం గ్రామంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య ప్రత్యేకంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరుతమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.అదేవిధంగా అవసరమైన పత్రాలను సమర్పించి ఓటరు జాబితాను ఖచ్చితంగా రూపొందించేందుకు సహకరించాలని ప్రజలకు సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్ ఓటర్ జాబితా ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతున్నది.సంబంధిత అధికారులు ప్రజలకుఅవసరమైనసలహాలు,సూచనలు,అందజేశారు.ఈకార్య



క్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ అల్లంపల్లి రోజా కృష్ణయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి , బీఎల్వో సిబ్బంది ,తదితరులు,పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నల్లబోతు సోమయ్య

**మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**నిడమానూరు,జూలై 04 (ప్రజా జ్యోతి)ః**
కమ్యూనిస్టు పార్టీలో నీతిగా నిజాయితీగా పనిచేసి మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడు కామ్రేడ్ నల్లబోతు సోమయ్య మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని రేగులగడ్డ గ్రామంలో నిర్వహించిన సంతాప సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య గతనెల 24న రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని, గత 30 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా పలు ప్రజాసంఘాలలో పనిచేసి ప్రజల మన్ననలు పొందాడని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి ప్రజా పోరాటాలలో చురుకుగా పాల్గొనేవాడని, గ్రామంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని, అణగారిన వర్గాల హక్కులను కాపాడడం కోసం కమ్యూనిస్టు పార్టీ చేసే పోరాటాలలో మండలంలో ముందు భాగంలో నిలిచి అనేక పోరాటాలు నిర్వహించారాని అయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టులు చేసే పోరాటాలలో ఆయన సజీవంగానే ఉంటారని భౌతికంగా దూరమైన అయన ఆశయాలు బతికే ఉంటాయని అన్నారు. రేగులగడ్డ గ్రామం లో సోమయ్య చిత్రపటానికి పూలమాలలువేసి మృతికి సంతాపాన్ని తెలియజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కొండే శ్రీను, సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కార్యదర్శిలు కందుకూరి కోటేష్, ద్రైద శ్రీను,దుబ్బ రామచంద్రయ్య, మండల నాయకులు మల్లికంటి చంద్రశేఖర్, ఆకారపు నరేష్, కొప్పు వెంకన్న, గోగుల ఐదయ్య, కోరే రమేష్, కుంచం శేఖర్, కందుకూరి రమేష్, కోదండ చరణ్ రాజ్, వింజమూరి శివ,రేగులగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ లు జాల పాపయ్య జంగిలిరాములు కుటుంబ సభ్యులు ,శ్రేయోభిలాషులు, బంధువులు ,పాల్గొన్నారు



# శాంతి భద్రతను విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్పై ప్రవీణ్ కుమార్



**మఠంపల్లి జూలై 4 (ప్రజా జ్యోతి)ః**
మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామ పరిధిలో ఉన్న నాగార్జున సిమెంట్ కార్మాగారం పరిశ్రమలో శుక్రవారం నాడు ఉదయం అందాజా 10:30 గంటల సమయంలో ఆరాధన ఫ్యాక్టరీలో మైన్స్ డిపార్ట్మెంట్లో ఇంజనీర్గా పనిచేస్తున్నటువంటి నాగార్జునకొండ సాయి మహేష్ తండ్రి శంకరాచారి కులం విశ్వబ్రాహ్మణ అనే అతన్ని ఎన్సీఎల్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టర్గా ఉన్నటువంటి సుల్తాన్పూర్ తండకు చెందిన భూక్యా బాలు తండ్రి లింగయ్య ఇతను పనిచేస్తున్నటువంటి సైట్ లో డ్రిల్లింగ్ మిషన్ దగ్గర వచ్చి కంపెనీ వాళ్ళు మాకు ఉన్నటువంటి కాంట్రాక్టులు తీసివేయడం జరిగింది కావున మీరు మైనింగ్ తీయవద్దని చెప్పేసి ఫిర్యాదు దారిడితో గొడవపడి బాలు తన కాలుకు ఉన్నటువంటి చెప్పుతో ఫిర్యదీని చెంప పైన వీపు పైన కొట్టి దాడి చేయడం జరిగింది అలానే బాలు కొడుకు అయినటువంటి హేమంత్ కూడా ఫిర్యాదుదారునికి కాల్ చేసి నువ్వు ఇట్టి గొడవ జరిగిన విషయాన్ని కంపెనీ వాళ్ళకు గాని పోలీసు వాళ్ళకు గాని చెప్పినట్లయితే టిప్పర్ల అద్దాలు పగలగొట్టి కాల్ చేస్తానని మరియు నిన్ను కూడా చంపేస్తానని బెదిరించాడు.కాంట్రాక్టులు పోయినటువంటి వారికి తెలియజేయడం ఏమనగా మీరు చట్ట వ్యతిరేకంగా చట్టాన్ని మీ చేతిలోకి తీసుకొని కంపెనీ వాళ్లను కొట్టడం మరియు టిప్పర్లను ఆపడం శాంతి భద్రతలకు విఘాతం కలిగించి నట్లయితే వాళ్ల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని ఎస్పై బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# డిసెంబర్ నాటికి 'దున్నపోతుల గండి' పూర్తి

**- రూ.287 కోట్లతో పనులు వేగవంతం- 12,230 ఎకరాలకు సాగునీరు అందించి తీరుతాం**

**- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి**





**హాలియా,జూలై4(ప్రజా జ్యోతి):** దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం నల్గొండ జిల్లా, అడవిదేవులపల్లి మండలం, చిట్యాల గ్రామ సమీపంలో పథకం పురోగతిపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం రూ.219 కోట్లతో అనుమతులు మంజూరు చేసినప్పటికీ,ఆ నిధులు సరిపోక తమ ప్రభుత్వం గుర్తించి అదనంగా నిధులు కేటాయించి,రూ.287 కోట్లతో ఈ పథకాన్ని పునరానమతులు ఇచ్చి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.ప్రస్తుతం ఈ పథకంలో భాగంగా గ్రావిటీ పైప్‌లైన్, మోటార్లు,పంప్‌హౌస్‌తో పాటు అవసరమైన ఇతర మౌలిక వసతుల పనులకు అనుమతులు ఇచ్చామని,అప్రోచ్ కాలువ కాంక్రీట్ పనులు,పైప్‌లైన్,గ్రౌండ్ లెవెల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.ఈ పథకానికి అత్యంత కీలకమైన భూసేకరణ ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయిందని,దానికి సంబంధించిన నిధులను జిల్లా కలెక్టర్(పిడి) ఖాతాలో జమ చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు.ఈ ప్రాంతానికి దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం ఎంతో ప్రయోజనకరమైందని, అవసరమైన నీటి లభ్యత కూడా పుష్కలంగా ఉందని పేర్కొన్నారు. పనులు పూర్తయితే రైతులకు సకాలంలో సాగునీరు అంది వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్లు,ఇంజినీరింగ్ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పథకం పూర్తికి ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తం12,230 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుందని మంత్రి లెక్కింపులతో సహా వివరించారు. ఇందులో భాగంగా చిట్యాల గ్రామంలో అత్యధికంగా3,000 ఎకరాలు,హుస్సేన్‌పాలెంలో 2,400 ఎకరాలు,బాలేంపల్లిలో 2,400 ఎకరాలు,శ్యామలపల్లిలో 2,400 ఎకరాలు,మొల్కచర్లలో 1,400 ఎకరాలు, ముత్తిరెడ్డికుంటలో 1,400 ఎకరాలు,అలాగే అడవిదేవులపల్లిలో 1,350 ఎకరాల ఆయకట్టుకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు.ఎలాగైనా డిసెంబర్ నాటికి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో అధికారులు,కాంట్రాక్టర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్ణాటి లింగారెడ్డి,హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం,కృష్ణారెడ్డి,సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు త రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,సీఈ గగనం శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి గౌరవానికి పెద్దపీట.. గరిడేపల్లి ఎంఈఓ కీలక నిర్ణయం

**- ఉపాధ్యాయుడి వ్యక్తిత్వమే విద్యార్థికి తొలి పాఠం- మండల విద్యాధికారి ఛత్రు నాయక్**



**గరిడేపల్లి,జూలై 04 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో గరిడేపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ) ఛత్రు నాయక్ కీలక నిర్ణయం తీసుకున్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఫార్మల్ డ్రస్ కోడ్‌ను తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఉపాధ్యాయులు టీ-షర్టులు, జీన్స్,టోపీలు వంటి సాధారణ దుస్తులు ధరించి విధులకు హాజరు కాకూడదని స్పష్టం చేశారు.మహిళా ఉపాధ్యాయురా ల్లు సంప్రదాయ చీరలోనే విధులు నిర్వహించాలని సూచించారు."ఉపాధ్యాయుడి వ్యక్తిత్వమే విద్యార్థికి తొలి పాఠం"అనే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఉపాధ్యాయుల హుందాతనం, క్రమశిక్షణ విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపుతుందని,పాఠశాల ల్లో విద్యా వాతావరణాన్ని మరింత మెరుగుపరచడమే ఈ నిర్ణయం ఉద్దేశమన్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ,భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయ వృత్తి ప్రతిష్ఠను మరింత ఉన్నతంగా నిలబెట్టే దిశగా గరిడేపల్లి ఎంఈఓ తీసుకున్న ఈ నిర్ణయం విద్యావర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

## ఐటీఓలో స్టేట్ టాపర్‌గా ఓక్‌ట్రీ స్కూల్ విద్యార్థిని

**స్కాలర్‌షిప్ సాధించి నల్గొండకు గుర్తింపు తెచ్చిన**

**ఓక్‌ట్రీ విద్యార్థిని జోయన్నా**

**ఓక్‌ట్రీ స్కూల్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి గౌరవం**

**విజయంతో ఓక్‌ట్రీ స్కూల్‌లో ఆనందోత్సాహాలు**




**నల్గొండ జూన్ 4,(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చెర్లపల్లిలోని ఓక్‌ట్రీ స్కూల్‌కు చెందిన 5వ తరగతి (బి) విద్యార్థిని టి.ఎన్. జోయన్నా ఇంటర్నేషనల్ టాలెంట్ ఒలింపియాడ్ (ఐటీఓ)లో రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచి స్కాలర్‌షిప్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థిని కృషి, ఉపాధ్యాయుల సమర్థ శిక్షణ, తల్లిదండ్రుల సహకారం, పాఠశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన విద్యా విధానమే ఈ విజయానికి కారణమని పేర్కొంది. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి మార్గదర్శకత్వాన్ని యాజమాన్యం అభినందించింది. అలాగే డైరెక్టర్లు మంగా రెడ్డి, సునీల్ రెడ్డి విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నాగార్జున విద్యార్థికి అదనంగా మరో ఆరు మార్కులు



**నూతనకల్, జూలై 04 (ప్రజా జ్యోతి):** ఏప్రిల్ నెలలో విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన మార్కులపై మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన చామకూరి శివ కీర్తన రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసుకోగా రీవాల్యుయేషన్ లో హిందీ సబ్జెక్టులో 5 మార్కులు, ఆంగ్లంలో 1 మార్కు కలిపి మొత్తం 6 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు.శివ కీర్తన 558 మార్కులు సాధించగా రీవాల్యుయేషన్ ద్వారా మరో 6 మార్కులు అదనంగా సాధించడంతో మొత్తం 564 మార్కులు వచ్చాయని పేర్కొన్నారు.పేపర్ వాల్యుయేషన్ లో సరైన విధంగా మార్కులు లెక్కించకపోవడంతో బాసర ఐఐటి కి అర్హత సాధించలేక పోయిందని ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు.అదనపు మార్పులు సాధించిన శివ కీర్తనకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## నార్కట్ పల్లి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి



**నార్కట్ పల్లి, జూలై 4 (ప్రజా జ్యోతి):** పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా వున్న రోడ్డు పనులపై భవిష్యత్ కార్యాచరణ కరపత్రం విడుదల చేస్తూ రేపు జరగబోయే నిరసన కార్యక్రమం నిరహార దీక్ష పట్టణ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని అదేవిదంగా ప్రముఖ వ్యాపారవేత్తలు, యువకులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరూ సహకరించాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి యాదయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కొప్పు శ్రావణ్, టిడిపి నాయకులు లింగాల యాదయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారీదు శివ కృష్ణ, బీఎస్పీ మేడి వాసు దేవ్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బోడ రావణ్ మహారాజ్, మాజీ ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.వాజిద్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, వార్డు సభ్యులు నడింపల్లి నరేశ్, అమానగంటి ఐలయ్య, మంద ఉమా గిరి, మెడబొయిన రాంబాబు, వడ్డగొని రామలింగం, మరియు జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నాయకులు చింత సైదులు, నోముల రాజు, పాలకూరీ రమేశ్, కమ్మంపాటి రాములు, బొబ్బిలి మల్లేష్, ఎస్.కె జానీ,మెడబోయిన అశోక్, గోసుల హరీశ్,గంధమల్ల స్వామి, నరేశ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే ధ్యేయం.. ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు

**మునగాల జూలై 04 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన కాసర్ల కోటేశ్వరరావు శనివారం మండల పరిధిలోని బరాకతిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్(బోస్ )జానకి రెడ్డి, బరకతి గూడెం గ్రామ అధ్యక్షులు సామెల్,దేవినేని రవి, మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, యువ నాయకుడు రాజేష్, తదితరులు హాజరై కోటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,



ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

# చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-చందా సైదాబాబు**

**మునగాల, జూలై 04 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి చందా సైదాబాబు అన్నారు. శనివారం గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వామి కావాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య యాదవ్, కొక్కిరేణి పీఏసీఎస్ చైర్మన్ చందా చంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, వార్డు సభ్యుడు, బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు



శ్రీనివాస్, రణబోతు శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, వెంకట్ రెడ్డి, కె.వి. సార్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరంపై పోలీసుల దాడి

**- 10 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.. 2 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**చింతలపాలెం, జూలై 4 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండలంలోని తమ్మారం గ్రామ పరిధిలో నాటుసారా తయారీ స్థావరంపై పోలీసులు శనివారం ఉదయం దాడి చేశారు. ఈ సందర్భంగా 10 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. చింతలపాలెం ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం తమ్మారం గ్రామానికి చెందిన శేషం రామకృష్ణ కృష్ణా నది ఒడ్డున ఉన్న బీడు భూమిలో నాటుసారా తయారీ కోసం సారా బట్టీ ఏర్పాటు చేసినట్లు ముందస్తు సమాచారం అందడంతో స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి చింతలపాలెం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 10 లీటర్ల బెల్లం పానకం, 2 లీటర్ల



తయారైన నాటుసారా గుర్తించారు. అనంతరం బెల్లం పానకాన్ని అక్కడికక్కడే పారబోసి, సారా తయారీ సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారు. స్వాధీనం చేసుకున్న నాటుసారాను సీజ్ చేసి, నిందితుడిపై చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటుసారా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

**రామన్నపేట జూలై 4( ప్రజా జ్యోతి):** రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భూ లీల సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవం వేడుకల్లో జిల్లా రజినీ వెంకటేశం దంపతులు మూలమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించినారు హోమం కార్యక్రమంలో పాల్గొన్నవారు రాధిక సత్యనారాయణ (సర్పంచ్) ఉప సర్పంచ్ మోటె రమేష్,ఆలయ చైర్మన్ ఉపేందర్ జానకి,కొంపల్లి ల్లి సుమలత సురేష్ , సిద్దం లక్ష్మీబాయి లింగయ్య, రాహుల్ రాజశేఖర్, మిరియాల కవిత వెంకటయ్య, మిర్యాల జయమ్మ రమేష్, చంద్రగిరి పుష్ప





నరసింహ, బొడ్డు శంకరయ్య, జింకల నరసింహ, దొంత యాదగిరి, అలిసేరు వంశీ, జ్యోతి, ఇంద్రమ్మ, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అధిక దిగుబడులకై ఆధునిక సాగు పద్ధతులు

**హాలియా,జూలై4(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పత్తి ఉత్పాదకత పెంపు పథకం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించాలని అనుముల మండల వ్యవసాయ అధికారిఎం.వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద పత్తి సాగులో అత్యాధునిక సాంకేతిక విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అధిక సాంద్రత సాగు విధానం ద్వారా ఎకరానికి 6 విత్తన పొట్లాలు (29,629 మొక్కలు), దగ్గరి దూరం పాటించే పద్ధతి ద్వారా ఎకరానికి 4 విత్తన పొట్లాలు (14,818 మొక్కలు), అలాగే సమగ్ర పంట యాజమాన్య పద్ధతిలో ఎకరానికి 2 విత్తన పొట్లాల చొప్పున వేసుకునేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ పథకానికి ఎంపికైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాయితీపై అవసరమైన పెట్టుబడి సామాగ్రిని అందజేస్తామని వివరించారు. అనుముల మండలంలోని పత్తి రైతులు పూర్తి వివరాల కోసం తమ సమీప వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పట్టు జారిందా.... ప్రాణం గోవిందా

**గత నెలల నుండి పత్రికలలో ప్రచురించబడిన పట్టించుకోని అధికారులు**

**- ప్రాణం పోయినా తరువాత.. తెలుస్తుందా మీకు...**



**నార్కట్ పల్లి, జూలై 4 (ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం నుండి మునుగోడు రోడ్డు రాశి ఫ్యాక్టరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఒక ఎండిపోయిన చెట్టు దర్శన మిస్తుంది. అయినా అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వర్షాకాలం ప్రభావం వల్ల ఈదురుగాలతో చెట్టు పడిపోవడం వలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఎండిపోయిన చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


## రైతులను బెంబేలెత్తిస్తున్న మోటార్ దొంగలు



**గరిడేపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మోటార్ దొంగల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. పంటలకు ప్రాణాధారమైన బోరు మోటార్లనే లక్ష్యంగా చేసుకున్న చోర ముఠాలు అర్ధరాత్రి వేళ పొలాల్లోకి చొరబడి,క్షణాల్లోనే మోటార్లను విప్పుకుని ఉడాయి స్తున్నాయి. వరుస చోరీలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు పంట సాగు చేయడానికి ఖర్చులు, మరోవైపు విద్యుత్ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు ఇప్పుడు మోటార్ దొంగలు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారు. వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన మోటార్లు ఒక్క రాత్రిలోనే మాయమవుతుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు నారు పోశారు. నారుమళ్ళకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గరిడేపల్లి మండల పరిధిలోని గంగానగర్ లో గత రెండు రోజుల క్రితం బాలెం సైదులు,నట్టే జ్యోతి,బాలెం చెన్నయ్య,మైలారి సోమిరెడ్డి, సైదాబీ,కంభం అంజిరెడ్డి నరసయ్య,వంగాల సైదిరెడ్డి,కంభం రామకృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి,తిప్పన సైదమ్మ,సైదిరెడ్డి లకు సంబంధించిన 15 మోటార్స్ కేబుల్ వైర్స్ పోవటం జరిగింది. గంగానగర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో రాత్రి గస్తీని పెంచాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మోటార్ దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసులను కోరుతున్నారు.

## ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**నడిగూడెం ,జులై 4 ,ప్రజా జ్యోతి:**
ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలం నకు చెందిన 49 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి,సర్పంచులు దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,కంభంపాటి సరిత చైతన్య,కేశగాని సరిత లక్ష్మణ్, విమలపంగు సరోజినీ రంగయ్య,చక్రాల ఉమా పిచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని విజయవర్ధన్ రెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్,దేవబత్తిని రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజ్,పాతకోట్ల నాగేశ్వరరావు,గుజ్జా అంజి,నలమాధ వీరబాబు,భారీ వెంకన్న,సోమగాని రవి,బొడ్డు గోవర్ధన్, పోలంపల్లి వీరయ్య, కంభంపాటి శ్రీనివాస్, ఉద్దండు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మన హాలియా.. మన గర్వం

### - పరిశుభ్రతను పాటిద్దాం,ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి





**హాలియా,జూలై4(ప్రజా జ్యోతి):**హాలియా మున్సిపాలిటీని పరిశుభ్రతలో నంబర్ వన్ గా నిలబెట్టేందుకు చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.పట్టణంలోని పలు వార్డుల్లో స్వయంగా పర్యటిస్తూ,పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మురుగు కాలువల పూడికతీత, చెత్త సేకరణ పనులను వేగవంతం చేస్తూ... ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. పట్టణాన్ని పచ్చదనం - పరిశుభ్రత తో ఉంచేందుకు ప్రజలందరూ మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలని ఆయన ప్రతి రోజూ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలిస్తున్నారు. శనివారం పట్టణంలోని మినీ స్టేడియంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చిన్న చిన్న రాళ్లు చెత్తాచెదారాన్ని శానిటేషన్ సిబ్బందితో కలిసి దగ్గర ఉండి శుభ్రం చేయించారు. మార్నింగ్ వాకింగ్ వ్యాయామం కోసం వచ్చే క్రీడాకారులకు పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మైదానాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.పట్టణ ప్రగతికి ప్రజల భాగస్వామ్యం అవసరమని చెప్పారు.పట్టణ అభివృద్ధి కేవలం అధికారుల వల్లే సాధ్యం కాదని ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**రామన్నపేట జులై 4 ప్రజా జ్యోతి:**
రామన్నపేట/ యాదాద్రి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ భూనీలా సమేత చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి.చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారంనాడు వేద పండితులతో విశ్వకసేన పూజ, పుణ్యవచనం, పంచసూక్త హోమ ములు, చండీ యాగం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేదపండితుడు కారంపూడి గీత నర్సింహాచార్యులు, ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ జానకి ప్రారంభించారు.పేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఆలయ గౌరవాధ్యక్షురాలు గరిక సత్యనారాయణ రాధిక, ఉప సర్పంచ్ మోటే రమేష్, న్యాయవాది అశోక్ కుమార్, జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, గోదాసు అంజయ్య, కె.విజయ నందం, శీలా నాగభూషణం, చిందం లింగయ్య, గూడ లతా వరదాచార్యులు చిన్నపూడి శ్రీదేవి, కారంపూడి శ్రీదేవి కృష్ణమాచార్యులు, గోపాల చారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సేవాభావం ఉన్న వారికే కమిటీలో అవకాశం



**కొండమల్లేపల్లి, జూలై 4(ప్రజాజ్యోతి):**
కొండమల్లేపల్లి పట్టణంలోని కీర్తిశేషులు స్వర్గీయ కుంభం పుల్లారెడ్డి--సుజాతమ్మ దంపతులు నిర్మించిన ప్రముఖ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం (అర్ధగిరి క్షేత్రం -- మల్లెల గట్టు) మరింత అభివృద్ధి చెందాలంటే ట్రస్టు ఏర్పాటు అవసరమని ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి అన్నారు.శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు 111 మంది సభ్యులతో ట్రస్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రస్టులో సభ్యత్వం పొందాలనుకునే వారు రూ.33,111 చెల్లించి సభ్యత్వం పొందవచ్చని చెప్పారు. ఈ నెల జూలై 15లోపు సభ్యత్వ రుసుము చెల్లించిన వారికి మాత్రమే తొలి కమిటీలో అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.జూలై 18వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ట్రస్టును అధికారికంగా ఏర్పాటు చేయడంతో పాటు, సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సమయం కేటాయించి సేవాభావంతో పనిచేసే వారికే కమిటీలో స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు.భవిష్యత్తులో మరింత మంది దాతలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేసి, దేవాలయాన్ని ఆధ్యాత్మికంగా, అభివృద్ధి పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సభ్యుల నుంచి పలు సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించి తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి, సునీత, స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి, ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, బండారు రాము (సుధాకర్), చిత్తరంజన్ రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాంపాటి శ్రీధర్, సముద్రాల వెంకన్న, చెట్లపల్లి శ్రీనివాస్, కాసర్ల వెంకటేశ్వర్లు, రవీందర్, దాచేపల్లి నరేందర్, ఏరుకొండ రాము, తడకమల్ల శ్రీనివాస్, యాదా ధనుంజయ, దొడ్డి సుధాకర్, కట్ట వెంకటరెడ్డి, అంకిశెట్టి శేఖర్, కాంసెట్టి నరేందర్, లోకేష్, ఇస్లావత్ సురేష్, సదానంద, శివకుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లల ఫీజు రాయితీ సర్కులర్ కోసం జూలై 6న నిరసనలు

### జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలి: గార్లపాటి కృష్ణారెడి

**మల్లేపల్లి, జూలై 4(ప్రజాజ్యోతి):**
జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు పాఠశాల ఫీజు రాయితీ కల్పించే సర్కులర్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీ సోమవారం జిల్లాలోని అన్ని మండల, డివిజన్, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిరసనలు, ధర్నాలు నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల జూన్ 5న యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా నల్లగొండ కలెక్టరేట్‌లో డీఆర్వోతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ పాఠశాలలు ప్రారంభమై దాదాపు 20 రోజులు గడిచినా ఇప్పటికీ సర్కులర్ జారీ కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేసినప్పటికీ, నల్లగొండ జిల్లాలో మాత్రం కమిషనరేట్ నుంచి అనుమతి రావాల్సి ఉందనే కారణంతో జిల్లా విద్యాశాఖ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. జర్నలిస్టు కుటుంబాల సమస్యను ప్రభుత్వం, అధికారులు అత్యవసరంగా పరిగణించి వెంటనే సర్కులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు రాయితీ సర్కులర్ విడుదలయ్యే వరకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జూలై 6న నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో జిల్లాలోని జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే సభ్యులు, బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గార్లపాటి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జీవితంలో ప్రతి ఆనందాన్ని సమాజ సేవతో పంచుకోవాలి

- లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ మానవ సేవనే మహోన్నత ధ్యేయంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను
- వృద్ధులను గౌరవించడం, వారి అవసరాలను తీర్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలి
- చార్టర్ ప్రెసిడెంట్ లయన్ జనగాం రవీందర్ గౌడ్
- లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో ఆదరణ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ







**చిట్యాల జూలై 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో శనివారం నార్మక్‌పల్లిలోని "ఆదరణ" వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్లబ్ ట్రెజరర్ లయన్ పంతంగి కరుణాకర్ గౌడ్ కుమారుడు అఖిలేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బియ్యం, కిరాణా సామగ్రి తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ మానవ సేవనే మహోన్నత ధ్యేయంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. జన్మదినాలు వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. చార్టర్ ప్రెసిడెంట్ లయన్ జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "మనం చేసే చిన్న సహాయం కూడా అవసరంలో ఉన్నవారికి ఎంతో గొప్ప ఆనందాన్ని అందిస్తుంది. వృద్ధులను గౌరవించడం, వారి అవసరాలను తీర్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలి అని కోరారు. సేవ చేయడం ద్వారా సమాజంలో మానవీయ విలువలు మరింత బలపడతాయి. లయన్స్ క్లబ్ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు" అని అన్నారు. క్లబ్ ట్రెజరర్ లయన్ పంతంగి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ, తన కుమారుడు అఖిలేష్ జన్మదినాన్ని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం ద్వారా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జీవితంలో ప్రతి ఆనందాన్ని సమాజ సేవతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆదరణ వృద్ధాశ్రమ నిర్వాహకులు శ్రీ కృష్ణ లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆశ్రమంలోని వృద్ధులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ నరసింహ గౌడ్, ట్రెజరర్ లయన్ పంతంగి కరుణాకర్ గౌడ్, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ జంగం రవీందర్ గౌడ్, లయన్ పొన్నం లక్ష్మయ్య గౌడ్, లయన్ దంతూరి సైదులు గౌడ్, లయన్ బెల్ల సత్యనారాయణ, లయన్ రంగా వెంకటేశ్వర్లు, లయన్ బాలాగోని రాజు గౌడ్, లయన్ పల్ల వెంకటేశ్వర్లు, లయన్ పబ్బతి సత్యనారాయణ, ఆదరణ వృద్ధాశ్రమ నిర్వాహకులు శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులతో సభ్యులు ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఉపాధి హామీ పనిదినాలు 125కు పెంపు**

**తక్కువ వర్షపాతం నేపథ్యంలో ఆరుతడి పంటలే మేలు**

**అధికారులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఏపీఎంలతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోని ముఖ్య అంశాలను అధికారులకు వివరించారు. ఈ వానాకాలంలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, త్రాగునీరు, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అంశాల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వీబీజీ రాంజీ పథకం కింద ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. పెంచిన పనిదినాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ, ఇంకుడు గుంటల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పొదుపు సంఘాల రుణాల బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జెడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలి

**వీడియోకాన్ఫరెన్స్‌లో రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంజయ్‌జాజు**



**సిరిసిల్ల అర్బన్, జూలై 4**

పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించా లని, ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేం దుకు రైతులను చైతన్యపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సంజయ్‌జాజు ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ సచివా లయం నుంచి రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి వ్యవసాయం, ఎరువుల లభ్యత, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి రాష్ట్రంలో 85వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. లక్ష్య సాధనకు జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకోసం కార్యాచరణ రూపొందించి రైతులను ప్రోత్సహించాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను విస్తృ తంగా అమలు చేయడంతో పాటు కూరగాయల సాగు ను ప్రోత్సహించా లని అన్నారు. వ్యవ సాయానికి అవసర మైన యూరియా, డీఏపీ, ఇతర కాం ప్లెక్స్ఎరువులు రైతు లకు అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకా లాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలే రియా, టైఫాయిడ్ తదితర కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఇతర సంబంధితశాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు నివా రణచర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడి యోకాన్ఫరెన్స్‌లో అదనపుకలెక్టర్ గడ్డం నగేష్, ట్రైనీడిప్యూటీకలెక్టర్ నిఖిత, జిల్లావ్యవసాయ, ఉద్యానవన, వైద్యఆరోగ్య, పౌరసరఫరాలు, పశు సంవర్ధక, పంచాయతీ,మున్సిపల్, రెవె న్యూ తదితరశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 70వ జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి పెద్దవంగర జూలై 4**

జన హృదయ నేత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారి 70వ జన్మదిన వేడుకలను పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు అయిలయ్య గారు ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి దయాకర్ రావు గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదినం సందర్భంగా మండలంలో పలు సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయగా, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+డీఎ) లోని విద్యార్థినులకు పండ్లను అందజేశారు. అనంతరం తొర్రూరు ఆర్‌డబి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో నాయకులు, యువత పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు అయిలయ్య మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావు గారికే దక్కుతుందని కొనియాడారు. పెద్దవంగరను నూతన మండలంగా ఏర్పాటు చేయడమే కాకుండా, అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, నూతన గ్రామ పంచాయతీలు, కమ్యూనిటీ హాళ్లను నిర్మించి ప్రజల అవసరాలు తీర్చిన గొప్ప నాయకుడు ఎర్రబెల్లి అని పేర్కొన్నారు. మండల కేంద్రానికి అన్ని గ్రామాల నుండి డబుల్ రోడ్లు, లింకు రోడ్ల అనుసంధానం కల్పించారని, ప్రతి చెరువును నింపి రైతులకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. అలాగే 'ఎర్రబెల్లి ట్రస్ట్' ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు, ప్రజలకు అండగా నిలిచి నిరంతర సేవలు అందిస్తున్నారని శ్లాఘించారు. ఈ వేడుకల్లో మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి. రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరి రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల నాయకులు శ్రీరాం సుధీర్, దుంపల సమ్మయ్య పాల్గొన్నారు.